మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బాలల హక్కులను కాపాడాలి:కలెక్టర్

గద్వాల,నవంబరు 8 ప్రభాతవార్త: బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్, సంతకం చేసి బాలలకు చదువుకునేందుకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత అని అన్నారు. అదే విధంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పీసీఈఓ కాంతమ్మ, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సిడబ్ల్యుసి మెంబర్ జయభారతి, లేబర్ ఆఫీసర్ మహేశ్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ అధికారులు రమేష్ బాబు, సరోజ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, స్పోర్ట్సు ఆఫీసర్ ఆనంద్, డీసీపీఓ నరసింహ, సీడీపీఓలు హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకై సంతకం చేస్తున్న కలెక్టర్

గ్రూప్-3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా వ్యాప్తంగా 33 పరీక్ష కేంద్రాలు: జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు 8 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 17,18తేదీల్లో నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-3 పరీక్ష కొరకు 33 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 9478 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-3 పరీక్ష నిర్వహణ కొరకు చీఫ్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు ముఖ్య పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు తమ సెంటర్ నందు పరీక్ష నిర్వహణకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, విద్యుత్, తాగునీరు, ఫ్యాన్లు, సీసీ కెమెరాలు, శానిటైజేషన్ ఏర్పాటు చేసుకోవాలని, 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు పరీక్ష కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని, సెంటర్‌కు 3 కిలో మీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బంది పరీక్ష కేంద్రం చుట్టు ప్రక్కల 144 సెక్షన్ విధించాలని, సెంటర్ చుట్టు ప్రక్కల ఎలాంటి వాహనాలు నిలుపకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో బయోమెట్రిక్ సిబ్బందిని నియమించాలని సూచించారు. విద్యుత్ శాఖ సిబ్బంది పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష రాసే అభ్యర్థులకు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద ఎఎన్ఎం, ఆశా వర్కర్లతో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఏ ఒక్కరిని కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ నెల 14వ తేదీన చీఫ్ సూపరింటెండంట్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అందరు హాజరు కావాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దేవా సహాయం, రిజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్‌శర్మ, డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్డీఓ సురేష్, తహసీల్దార్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

రైతులకు మద్దతు ధర అందించాలి

- స్థానిక మార్కెట్ యార్డ్, పత్తి కొనుగోలు కేంద్రం పరిశీలన

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

కల్వకుర్తి, నవంబరు 08 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని శ్రీ బాలాజీ కాటన్‌మిల్లును అకస్మికంగా సందర్శించి పత్తికి సంబంధించిన యంత్రాలను పరిశీలించి, జిన్నింగ్ మిల్లు యజమానిని పత్తి కొనుగోళ్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతు ధర అందించడం కోసం జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలకు నిర్ణీత తేమశాతం ఉన్నపత్తిని తీసుకొచ్చి రైతులు మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లును కలెక్టర్ అకస్మిక తనిఖీ చేస్తూ 8వరకు తేమ శాతం ఉన్న పత్తికి రూ.7521లు, 9 తేమశాతం ఉన్న పత్తికి రూ.7445లు క్వింటాల్‌కు చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల పత్తిని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, జనవరి, ఫిబ్రవరి వరకు కూడా కొనుగోలు కేంద్రం ఉంటుందన్నారు. రైతులు దళారీల భారిన పడి మోసపోవద్దని సూచించారు. రైతులు నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకెళ్లి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్ణీత తేమశాతం ఉన్న పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు దర ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కే ంద్రాల్లో ఏమైన సమస్యలు ఉంటే రైతులు స్థానిక మార్కెటింగ్ శాఖ అధికారులు లేదా తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సీసీఐ, అగ్రికల్చర్ అధికారులు మార్కెట్ అధికారులు, ట్రాన్స్‌ఫోర్ట్ సంబంధించిన అధికారులు అందరు అందుబాటులో ఉంటారని, ఏమైన సందేహాలు ఉంటే కొనుగోలు కేంద్రంలో ప్లెక్సీలో కంట్రోల్ నెంబర్సు ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి ఫోన్ చేసి తమ యొక్క సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులు మిల్లు దగ్గరికి తీసుకొచ్చిన పత్తిని తేమశాతం యంత్రంతో పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఐ కమర్షియల్ అధికారి రమేష్, కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మిల్లు యజమాని మర్రి ప్రీతంరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

బాలాజీ మిల్లులో పత్తిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

10న సీఎం రేవంత్‌రెడ్డి రాక

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ

చిన్నచింతకుంట,నవంబరు 8 ప్రభాతవార్త : శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం రానున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి రాకను దృష్టిలో ఉంచుకుని హెలిప్యాడ్ స్థలాన్ని జిల్లా ఎస్పీ జానకితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈబ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రావడంతో శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం రేవంత్ రాకతో పల్లె జాతరైన శ్రీ కురుమూర్తి స్వామి జాతర రాష్ట్ర వ్యాప్త ప్రాచుర్యం పొందుతుందన్నారు. ఈ పరిశీలనలో జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బి అధికారులు ఉన్నారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

వైభవంగా ఉద్దాల మహోత్సవం

- గోవిందా... కురుమూర్తి వాసా గోవిందా
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- దాసంగాలతో స్వామివారికి నైవేద్యం
- బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

చిన్నచింతకుంట,నవంబరు 8 ప్రభాతవార్త : పల్లె ప్రజల ఆరాధ్య దైవం పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తుల గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఉద్దాల కర్మాగారంలో వారం రోజుల పాటు నియమ నిష్టలతో దళితులు తయారు చేసిన స్వామి వారి పాదుకలను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఉద్దాల కర్మాగారం కిక్కిరిసిపోయింది.

పల్లమరి నుంచి చాట ఊరేగింపు...

పల్లమరి గ్రామలో వవారం రోజులపాటు నియమ నిష్టలతో మేదరులు తయారు చేసిన చాటను జి. మధుసూదన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై చాటను ఉంచి బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా లాల్‌కోట, నెల్లికొండి, పెద్ద వడ్డెమాన్ గ్రామాల మీదుగా చిన్న వడ్డెమాన్‌లోని ఉద్దాల కర్మాగారంకు తీసుకొచ్చారు. చాటను ఉద్దాల కర్మాగారంలోకి చర్మకారులు తీసుకొచ్చారు. అక్కడ స్వామివారి పాదుకలను చాటలో ఉంచి కర్మాగారం ముందు ఉన్న కట్టపైకి తీసుకొచ్చారు. స్వామివారి పాదుకలను చాటలో ఉంచి కర్మాగారం ముందు ఉన్న కట్టపైకి తీసుకొచ్చారు. స్వామివారి పాదుకలకు సాంప్రదాయం ప్రకారం నెల్లి వంశీయులు తొలిపూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటటి శ్రీహరిలతో పాటు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి స్వప్న శివకుమార్‌లు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి స్వామివారి పాదుకలను వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ సమీపంలోని ఊకచెట్టువాగులోకి తీసుకొచ్చారు. అక్కడ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి పాదుకలకు పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఉద్దాలను తాకేందుకు భక్తులు పోటీ పడ్డారు. పోలీసులు భక్తులపై నుంచి స్వామివారి పాదుకలను తీసుకెళ్లారు. సుమారు గంటపాటు వాగులోని స్వామివారి పాదుకలను ఉంచడంతో అక్కడ చిన్నపాటి తిరునాళ్లుగా తలపించింది. అక్కడి నుంచి స్వామివారి పాదుకలను మోచేతులు ఆదారంగా చిల్లబాట వెంట తిరుమలలాపూర్ గ్రామానికి చేరుకోగానే అక్కడ వందలాదిగా భక్తులు స్వాగతం పలికారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి పాదుకలకు పూజ నిర్వహించిన అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అందమైన పూలతో అలంకరించిన ట్రాక్టర్‌పై స్వామివారి పాదుకలను ఉంచి వేలాది భక్తుల గోవింద నామస్మరణ నడుమ జాతర సమీపంలోకి ఉద్దాల గుండు వద్దకు చేరుకోగానే శివసత్తుల పూనకాలతో వేలాదిగా భక్తులు రాగా వారిని అదుపు చేసేందుకు పోలీసులు ఇబ్బంది పడ్డారు. అక్కడి నుంచి కొండ దిగువ గల జాతర మైదానానికి స్వామివారి పాదుకలు రాగానే కురుమతి గిరులు భక్తుల గోవింద నామస్మరణతో పులకరించాయి. స్వామివారి పాదుకలను ఉంచిన ట్రాక్టర్ మూడుమార్లు ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం భారీ బాణాసంచాను కాల్చారు. స్వామివారి ఉద్దాలను ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. కొండపై గల -మిగతా4లో..

స్వామివారి పాదుకల కింద ఎమ్మెల్యేలు జిఎంఆర్, వాకిటి శ్రీహరి

స్వామివారి పాదుకలను దర్శించుకుంటున్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ

స్వామివారి ప్రధానాలయంలో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న భక్తులు

ఎడ్ల బండ్లపై పల్లె జాతరకు..

స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచరిస్తున్న భక్తులు

అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం

జిల్లాలో రూ.25 కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు,మౌలిక సదుపాయాలు:రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేనా రెడ్డి

వనపర్తి ప్రతినిధి నవంబరు 08 ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలో దాదాపు రూ.25 కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు,మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు చేస్తున్నట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ,మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద కొత్తగా హాకి స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన, పెద్దగూడెం గ్రామం పరిధిలోని క్రీడా ప్రాంగణం, గ్రామ పక్కన ఉన్న మరో 3 ఎకరాల ఖాళీ స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. పట్టణం మధ్యలో ఉన్న ఈ ఖాళీ స్థలంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు డి.పి.ఆర్ సిద్ధం చేయాలని స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ ను ఆదేశించారు. అవసరం అయితే పక్కనే ఒక సమీకృత ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఏ మేరకు అవకాశాలు ఉన్నాయో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండోర్ స్టేడియంలో శుక్రవారం నుండి నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి చేస్ ఎంపికల పోటీలను తిలకించారు. బ్యాడ్మింటన్ వుడెన్ కోర్టు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు చేయాలని అధికారులను సూచించారు. అనంతరం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో హాకి స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.12.5 ఎకరాల ఖాళీ స్థలం ఉండి పక్కనే మెడికల్ కళాశాల,కలెక్టరేట్ భవనం ఉండటం వల్ల ఖేలో ఇండియా పథకంలో భాగంగా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హాకీస్టేడియంలో సింతటిక్ టర్ఫ్ ఏర్పాటుకు రూ.6 కోట్లు నిధులు విడుదల అయ్యాయని టర్ఫ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఖెలో ఇండియాకు పంపాలని సూచించారు. అనంతరం వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామ శివారులో 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన చైర్మన్, జిల్లా కలెక్టర్ మిని స్టేడియం ఏర్పాటుకు మంచి అవకాశాలు ఉన్నాయని, స్థలం కొలతలు చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్యను ఆదేశించారు. ఇదే గ్రామంలో మరో చోట 3 ఎకరాల ఖాళీ స్థలాన్ని పరిశీలించిన చైర్మన్ క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రానున్న కాలంలో దేశంలో ఒలింపిక్ క్రీడల నిర్వహణకు వనపర్తి జిల్లాలోని క్రీడా మైదానాలు ఉపయోగపడే విధంగా జిల్లాలోని క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు క్రీడా మైదానాలు చాల ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.మర్రి కుంట వద్ద స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు మరింత స్థలాన్ని కేటాయిస్తామని తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, టెక్నికల్ డైరెక్టర్ చంద్రా రెడ్డి,కార్యనిర్వహక ఇంజనీరు అశోక్, పంచాయతీ రాజ్ శాఖ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పీ.ఈ.టి.సురేందర్ రెడ్డి ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చైర్మన్ వెంట పాల్గొన్నారు.

క్రీడ మైదానాన్ని పరిశీలిస్తున్న శివసేనారెడ్డి, కలెక్టర్

ప్రతి ఇంటిని సందర్శించాలి

నేటి నుంచి సమగ్ర సర్వే ప్రారంభించాలి

కలెక్టర్ విజయేంద్రబోయి ఆదేశం

హన్వాడ మండలంలో సర్వే తీరు పరిశీలన

సర్వే సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 8 ప్రభాతవార్త : మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనిమోతినగర్, శెట్టి కాంప్లెక్స్ రాజేంద్ర నగర్‌లో, హన్వాడ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈనెల 6 నుండి ప్రతిఇంటిని సందర్శించి ఇండ్ల జాబితా తయారీ, స్టిక్కరింగ్ వేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను 8 వరకు నిర్వహించి 9 నుండి ఇంటింటికి వెళ్లి సమగ్రంగా ప్రభుత్వం -మిగతా4లో..

వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట

- విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

వంగూరు, నవంబరు 08 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి జిల్లాకలెక్టర్ బదావత్ సంతోష్ హాజరయ్యారు.జిల్లా కలెక్టర్,ఎస్పీకి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి -మిగతా4లో..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట టౌన్,నవంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్‌షాలంతో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా స్టిక్కరింగ్ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలలో స్టిక్కరింగ్ నెమ్మదిగా కొనసాగుతుందని, వెంటనే వేగవంతం చేయాలని ఆమె సూచించారు. సూపర్‌వైజర్లు మద్యాహ్నం నుంచి క్షేత్ర స్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు. సూపర్‌వైజర్లతో డిపిఓ, సిపిఓలు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సర్వేను స్పీడ్‌అప్ చేసే విధంగా ఆదేశించాలన్నారు.అలాగే ఎంపిడిఓలు, ఎంఈఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే వేగవంతానికి ఆదేశాలు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలంకు సూచించారు. నింపిన సర్వే ఫారాల వివరాలను ఆయా మండలాల ఎంపిడిఓ కార్యాలయాల్లో డాటా ఎంట్రీ చేయించాలన్నారు. డాటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్లను, ఆపరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శని, ఆదివారాలలో కూడా సర్వే కొనసాగించాలని, సెలవులు లేవని ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై చాలా ఫోకస్ పెట్టిందని, సర్వేను వీలైనంత త్వరగా ఎలాంటి తప్పులు లేకుండా అన్ని కాలాంశాల వివరాలను నమోదు చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో వరి, పత్తి కొనుగోళ్లపై ఆమె అధికారులతో చర్చించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో సన్న, ఒడ్డురకం వడ్ల కొనుగోలుకు రెండు కౌంటర్లను పెట్టాలని సూచించారు. జిల్లా అధికారులు, కొనుగోలు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేయాలని చెప్పారు. కేంద్రాలలో బ్యానర్, ప్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాలకు అవసరమైన టార్పాలిన్లను పంపిణీ చేయాలని, ఎక్కువ మొత్తంలో కొనుగోలు జరిగిన కేంద్రాలకు టార్పాలిన్లను వెంటనే పంపించాలని కేంద్రాలలో రోజు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిగిందనే సమాచారాన్ని ఏరోజుకారోజు సంబంధిత అధికారులకు -మిగతా4లో..

సమీక్షకు హాజరైన అధికారులు

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఆత్మకూరు నవంబరు 08 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి గాను విద్యార్థుల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా తదితరులు వెల్లడించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామ సమీపంలో ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాలయాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులకు మిస్ చార్జీలు పెంచడంతో ఎస్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల ఉద్యోగాలను భర్తీ చేసిందా అని ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ జాతకాలు ప్రకటించి నిరుద్యోగ యువతీ యువకుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులతో పాటుగా ఎస్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు ఇమ్రాన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మాగనూరు,నవంబరు 8 ప్రభాతవార్త : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గతకొన్ని రోజుల క్రితం ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలలో మూతపడి ఉన్న మూత్రశాలలను తెరిపించారు. ఆనాడు విద్యార్థులు తమకు త్రాగునీటి కొరకు ఒక బోరు వేయించాలని కోరగా ఆ రోజు నుండే బోరు పనులు ప్రారంభించి, నేడు బోరు మోటార్‌ను స్విచ్‌ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సదుపాయాలు పాఠశాలలో కల్పిస్తున్నామని పిల్లల తల్లిదండ్రులు వారి వారి పిల్లలను తప్పకుండా పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందుతోందని అన్నారు. అనంతరం గదులు సరిపోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణానికి నిధులను కేటాయించి త్వరలోనే దానిని ఉపయోగంలోకి తీసుకువచ్చి విద్యార్థులకు బహుమతిగా అందిస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులకు బెల్ట్, ఐడి కార్డులను అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వరి ధాన్యంలో తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు

కొత్తకోట నవంబరు 8 ప్రభాతవార్త : సరైన తేమ, తాలు లేకుండా వరి ధాన్యం స్వీకరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ.జి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలో పి.ఏ.సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని , ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వరి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ బాలరాజు చారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

వరి కోతలు ప్రారంభమై నెలరోజులైన వరిధాన్యం కొనేదెప్పుడు: మాజీ ఎంపిటిసీ

మక్తల్,నవంబరు 8 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి నాయకులు, మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి అన్నారు. గొప్పల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పుకుంటున్న అధికారులు ఇంకెప్పుడు వరిధాన్యం కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగులను సైతం సరఫరా చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు, రైతులకు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం అనేక ప్రజా,రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికే రైతుబంధు, రైతు రుణమాఫీలను ఎగ్గొట్టి రైతులను ఘోష పెడుతున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. తక్షణమే వరి ధాన్యం కొనుగోలును చేపట్టాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యకమాలను ఉధృతంగా చేపడతామని ఆయన అన్నారు.

విద్యార్థులకు చక్కగా బోధించండి : వై.జనార్ధన్‌రెడ్డి

కృష్ణ,నవంబరు 8 ప్రభాతవార్త : మండలంలో నూతనంగా నియామకం అయిన దాదాపు 20 మంది ఉపాధ్యాయుల ఎంప్లాయ్ ఐడి జనరేషన్ ప్రక్రియ అంత పిఆర్‌టియు టిఎస్ కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో పూర్తి చేయించి నూతన ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ముడుమాల్, ప్రాథమిక పాఠశాల ముడుమాల్, మరహరిదొడ్డి, ఐనాపూర్, ప్రాథమికోన్నత పాఠశాల తంగిడిగి, చేగుంట నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి కార్డులను అందజేస్తూ సర్వీస్‌కు సంబంధించిన పని అంతా పిఆర్‌టియు టిఎస్ సంఘం చేస్తుందని విద్యార్థులకు చక్కగా బోధించి విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరచాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మండల విద్యాధికారి నిజాముద్దిన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్‌సింగ్, కిశోర్‌కుమార్, కృష్ణమండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు శివరాజ్, ప్రధాన కార్యదర్శి ఎంఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్‌కుమార్, రాష్ట్ర బాధ్యులు ఎం. నరసింహారెడ్డి, మాధవి, జిల్లా నాయకులు విరూపాక్షయ్య, నాగభూషణం, ఉపాధ్యాయులు రమేష్, తిమ్మప్ప, భారతి, రవికుమార్, అస్మా నిషాత్, ఆకాంక్ష, జ్యోతి, ఖాసిం అలీ, ఇమామ్ సాబ్, మమత, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిఆర్‌టియు నాయకులు

సమగ్ర కుటుంబ సర్వేకు అందరు సహకరించాలి

ఉప్పునుంతల,నవంబరు 8 ప్రభాతవార్త : సమగ్ర కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలని ఉప్పునుంతల ఎంపిడిఓ మోహన్‌లాల్ కోరారు. గురువారం స్థానిక రైతు వేదికలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మోహన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సర్వేను ప్రవేశపెట్టిందన్నారు. ఈనెల 9 నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని, 18 వరకు కొనసాగుతుందన్నారు. ఈ సర్వే పట్ల మండల యంత్రాంగం పారదర్శకంగా చేపట్టాలని, అందుకోసం మూడంచెల పర్యవేక్షణ టీంలను నియమించినట్లు ఎంపిడిఓ వివరించారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్, పదిమంది ఎన్యుమరేటర్‌లకు ఒక సూపర్‌వైజర్, అలాగే మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. సమావేశంలో ఎంపిఇఓ మోహన్‌లాల్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, తహసిల్దార్ కేశవ్, మండల విద్యాధికారి చంద్రశేఖర్, ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిమో మోహన్‌లాల్

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

అమరచింతలో రాజీవ్ గాంధీ కట్ట దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు నవంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేసిన అనంతరం ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగలి గంగాధర్ గౌడ్,మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, మనవర్ధన్ రెడ్డి ,గాలి పంపు శ్రీనివాసులు ,ఎస్టిడి శ్రీనివాసులు, దామోదర్ ,మహేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరచింతలో...

అమరచింత నవంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కట్ట దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ తౌఫిక్ ప్రకాశం శ్యామ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి రాకేష్ గౌడ్ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.అమరచింత చంద్రప్ప తాండలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి గారి విష్ణు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్ , బుచ్చిరెడ్డి, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్లు,బ్రెడ్ పంపిణీ

పెబ్బేరు నవంబరు 8 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజానాయకుడు, పాలమూరు ముద్దబిడ్డ మన ప్రియతమ నాయకులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేసి బ్రెడ్ పండ్లు ఆస్పిటల్ నందు ఉన్న పేషంట్స్‌కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా అభిప్రాయం మేరకే రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని, రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ వినీల రాంపురం సహదేవుడు,మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, నరేందర్, రణధీర్ రెడ్డి,సుగుర్ మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, విజయ్ గౌడ్, పబ్బ విజయవర్ధన్ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్,తిప్పాయిపల్లి ఎల్లస్వామి నాయుడు, మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య, రాజు నాయక్ ,ఆనంద్ సాగర్, దేవన్న గౌడ్, పి అనిల్ నరేష్, వెంకటరెడ్డి గుర్రంగడ్డ రాజురెడ్డి ,గంధం అంజి, టి శివ,బోటు శ్రీను,తిరుపతయ్య,సాయిరెడ్డి,నవీన్ కుమార్ గౌడ్ , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట నవంబరు 8 ప్రభాతవార్త : కొత్తకోట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను విజయవంతంగా కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు మన తెలంగాణ రాష్ట్రంలో పేదలు,రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా నాయకుడని, ఆయన ప్రజల గుండెల్లో చిరకాలం నిలిపోతారని,రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు.తదనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్,నవంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌ను కటిచేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు రవికుమార్, నాయకులు కట్ట సురేష్, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, శంషుద్దిన్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయలపై సమగ్ర సర్వే నిర్వహించాలి

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

కల్వకుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త:రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయకు ల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమ గ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాల్లో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించి ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని 8వ వార్డులో ఇంటింటికి స్టిక్కర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇంటింటి సర్వేలో స్టిక్కర్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. ఇళ్ల సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డిప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందిగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరలను ఏ రోజుకారోజు డేటా ఏంట్రీ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి డేటా ఏంట్రీ సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఏంట్రీ జరిగినప్పుడు ఎన్యూమరేటర స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేకాధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య, ఎన్యూమరేటర్లు నాగరాజు, సునిత, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- సరస్వతి నిలయాల సందర్శన - అచ్చంపేట అతిథి గృహంలో ప్రత్యేక సమావేశం

అచ్చంపేట, నవంబరు 8 ప్రభాతవార్త: 50 సంవత్సరాల క్రితం ఒకే చోట ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న అనాటి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికను ఏర్పాటు చేసుకొని తాము చదువుకున్న సమయంలో చేసిన అల్లరి పనులు నెమరేసుకుంటూ ఆత్మీయంగా పలుకరించుకున్నారు. 1970-75లో చదువుకున్న విద్యార్థులు శనివారం అచ్చంపేట పట్టణంలోని అతిథి గృహంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ బాలికల కళాశాలలో చదువుకున్న కళాశాల విషయంపై వివరించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని అధ్యక్షతన నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగామని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ, బాధ్యతతో కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని వారు సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అనూష కనస్ట్రక్షన్ ఎండీ జలేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కళాశాలలో చదువుకున్న సీనియర్ న్యాయవాది నర్సింహ్మశర్మ నేటి విద్యార్థులకు తాగునీటి కొరత ఏర్పడకుండా వాటర్ ఫిల్టర్, ఈఎన్‌సీ గణపతిరెడ్డి కంప్యూటర్లను బహుకరించారు. కళాశాలలో సమావేశ వేధిక నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గణపతిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, విశ్రాంత మండల విద్యాధికారి రాఘవరెడ్డి, సురేందర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్ నారాయణరెడ్డి, విశ్రాంతి పశు సంవర్ధక శాఖ ఎండీ.మధుసూదన్‌రెడ్డి, రవీందర్ గుప్త, విశ్రాంత ఉపాధ్యాయులు నర్సింహ్ములు, ఆర్‌ఆండ్‌బీ శాఖ డీఈ జలేందర్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని తదితరులు ఉన్నారు.

కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు

పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికిస్తున్న అధికారులు

పెబ్బేరు నవంబరు8 ప్రభాతవార్త:పెబ్బేరుమండలం కంచిరావుపల్లి గ్రామంలో శుక్రవారం సమగ్ర కూడా కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. సర్వేల భాగంగా ఏనుమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్ అతికించి కార్యక్రమాన్ని నిర్వహించారు. రేపటి నుంచి సర్వే ప్రారంభిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మధుసూదన్ టెక్నికల్ అసిస్టేంట్ కొంతం మహేష్ సెక్రటరీ మల్లయ్య, శ్రీవాణి అలివేల మాజీ వార్డ్ మెంబర్ బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కుమారుడి వివాహ వేడుకల్లో

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వధూవరులను దీవిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు నవంబరు 8 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ పద్మావతి వెంకటరమణ కుమారుడి, వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఈ కార్యక్రమంలో ఎడ్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్,సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్,బునాదిపూర్ నరేందర్ మాజీ సర్పంచ్ పాతపల్లి రవీందర్ నాయుడు మాజీ సర్పంచ్,వనం తిరుపతయ్య యాదవ్, మల్లేష్‌యాదవ్, నరసింహ, మన్యం తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో ఘనంగా అమ్మవారి పల్లకిసేవ

- వాసవీమాత అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

దేవరకద్ర,నవంబరు 8 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

ఘనంగా కుంకుమార్చన.. శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

కులగణన సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే

సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

మాగనూరు,నవంబరు 8 ప్రభాతవార్త: కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కులగణన సర్వేను ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు సర్వేపై అవగాహన కల్పించారు. సర్వే విషయంలో ఎవరూ ఎలాంటి సందేహాలు పడవద్దని అన్నారు.ఇది పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సర్వే అని తెలిపారు. మన పిల్లల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారికి విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు అన్ని రంగాల్లో అందరికి సమానమైన అవకాశాలు కల్పించడం కొరకు నిర్వహిస్తున్న సర్వేగా తెలిపారు. అందరు సర్వేకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, వాకిటి శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా బీరం సుబ్బారెడ్డి

బీరం సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

వనపర్తి ప్రతినిధి నవంబరు8 ప్రభాతవార్త : జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా బీరం సుబ్బారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న బీరం సుబ్బారెడ్డి వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల గిరిజన అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏ.నుషిత ఈ.ఓ.ఎస్సీ కార్పొరేషన్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. గిరిజన అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన బీరం సుబ్బారెడ్డిని పలువురు కలిసి సన్మానించారు.

కులగణనతో బీసీలను సంపూర్ణ సామాజిక న్యాయం

● కాంగ్రెస్ పార్టీ అధికారి ప్రతినిధి షేక్షావలి

అయిజ, నవంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమం దేశంలోనే చారిత్రాత్మకమని దీంతో బీసీలను సంపపూర్ణ సామాజిక న్యాయం జరుగుతుందని సంపూర్ణ సామాజిక న్యాయం జరు గుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సమా వేశం ఏర్పాటు చేశామని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రంలో బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఏనాడు ప్రభుత్వాలు బి.సిల గణాంకాలు చేయకుండా వీరి వెనుకబాటు తనానికి కారుకులయ్యారని గ్రహించిన ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ఈనాడు రాష్ట్రంలో చెట్టుకు, గుట్టకు, లెక్కలు ఉన్నాయి కానీ బిసి గుణాంకాలకు లెక్కలు లేవని ఈ కారణం చేత బీసీలు సామాజికంగా విద్యాపరంగా, ఆర్థిక పరంగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.గణాంకాల ఆధారంగా బి.సి లకు చట్టపరమైన రిజర్వేషన్ను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు అనేక ఏళ్లుగా బీసీలను వెనుకబాటు తనానికి గురి చేశారన్న విషయాన్ని గ్రహించిన రాహుల్ గాంధీ నేడ ఆయన ఆలోచనతో కులగణన ఆధారంగా బీసీ సామాజిక వర్గానికి సంపూర్ణ న్యాయం చేకూరుతుందని ఆచారి మాట్లాడారు. గణాంకాలకు వచ్చిన అధికారులతో ప్రజలు మమేకమై పూర్తిస్థాయిలో సహకరించి బీసీలసామాజిక న్యాయానికి రాష్ట్ర ప్రజలఅభివృద్ధికి దోహదపడాలని ఈ సమావేశంలో అన్నారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిటర్లు ముఖ్య నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు

● డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు

రైతుకు ట్రాక్టర్ అందజేస్తున్న డిసిసిబి డైరెక్టర్

ఉప్పునుంతల,నవంబరు 8 ప్రభాతవార్త: స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతులను అన్ని రంగాల్లో ఆదుకోవడం జరుగుతుందని,స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందజేసి రైతులకు సహకారం అందిస్తున్నామని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామ రైతు గోపిరెడ్డి వీరారెడ్డికి ట్రాక్టర్ లోన్ ద్వారా రూ. 12లక్షలు మంజూరు చేసి ట్రాక్టర్ ఇప్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, సంఘ సీఈఓ రవిందర్ రావులు మాట్లాడుతూ సహకార సంఘంలో స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలు అందిం చడం జరుగుతుందని,ఈ బ్యాంకు అందించే సేవలను మండలంలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావుతో పాటు డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, సంఘం సిఈఓ కొత్త రవిందర్‌రావు, సంఘ డైరెక్టర్లు కొత్త రవిందర్‌రావు, మాచర్ల సాయిబాబ్, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు,సంఘ సిబ్బంది శేఖర్‌రెడ్డి,శంకర్, అంతటి మల్లయ్యగౌడ్, రైతులు గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యశాఖ మండల కమిటీ ఎన్నిక

మత్స్యశాఖ నూతన కమిటీ సభ్యులు

వీపనగండ్ల నవంబరు 8 ప్రభాతవార్త: వీపనగండ్ల మండల నూతన మత్స్యశాఖ కమిటీని వీపన గండ్ల మత్స్యశాఖ భవనంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి వివిధ గ్రామాల నుండి ముఖ్య మైనటువంటి మత్స్యశాఖ కార్మికులు హాజరు కావడం జరిగింది. మండల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మిద్దె శ్రీనివాసులు కార్యదర్శి సగనమోని రాముడు మాట్లాడుతూ గ్రామాలలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో కార్మికులు కమిటీలు వేసుకొని వారి సమస్యల కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని పరిష్కరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మత్స్యశాఖ కార్మికులకు వివిధ రకాల సబ్సిడిలు ఇస్తామని హామీ ఇచ్చిన అవి నెరవేరడం లేదని కేవలం గ్రామాలలో ఉన్న ఆయా కుంట ల్లో కూడా చేప పిల్లలను వదలడం లేదని వారు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రభుత్వం నుండి వచ్చేటటువంటి ఆర్థికవసరాలను ప్రతి మత్స్య కార్మికునికి అందే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కమిటీ 7 మందితో సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల నుండి మత్స్య కార్మికులు హాజరు కావడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్,నవంబరు8 ప్రభాతవార్త: పట్టణానికి చెందిన మాజీ బిజెపి కౌన్సిలర్ సూర్యకళ భర్త సీనియర్ బిజెపి నాయకులు రాంరెడ్డి శుక్రవారం సివిఆర్ భవన్‌లో మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శివ కుమార్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా వ్యతిరేక పాలన అందిస్తున్న బిజెపి పార్టీకి కాలం చెల్లిపోయిందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరడమే ఇందుకు నిదర్శన మన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేస్తా మని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ శివారెడ్డి, వైస్ ఛైర్మన్ కోణంగేరి హన్మంతు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్, మనోహర్‌గౌడ్, గందె చంద్రకాంత్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కొత్తకోట, నవంబరు 8 ప్రభాతవార్త: కొత్తకోట పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన జనంపల్లి మిద్దెమన్నెమ్మ గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జె.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానుయేలు, కాలనీ పెద్దలు ఎస్.జే.బోయేజు, పి శేఖర్, శ్యాం కుమార్, కిరణ్, ఎస్సీ అనిల్ కుమార్, దేవదానం,ప్రభాకర్,లూకా, జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె.భక్తరాజు, మహిమ రాజు, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే లిస్టింగ్ పనులు పూర్తి చేయాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

సర్వే పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్8, ప్రభాతవార్త: జిల్లాలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి లిస్టింగ్ పనులను నేటితో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎన్యూమరేటర్ల నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటింకి స్టికర్ వేసారా లేదా అని పరిశీలించారు. ఇంకా ఎన్ని ఇండ్లు మిగిలి ఉన్నాయనీ మున్సిపల్ మేనేజర్ ను అడగగా ఆయన మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను కలెక్టర్ కు వివరించారు. పూర్తి కానీ వార్డులన్నీ శుక్రవారం పూర్తి చేయాలని సూచించారు. సర్వేకి అవసరమైన ఫారాల, ఇతర సామాగ్రి, సందేహాలు తదితర అంశాలపై మరోసారి ఎన్యూమరేటర్లకు కలెక్టర్ స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ మేనేజర్ ఎల్లారెడ్డి,ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

ఓటు పౌరుల ఆయుధం : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

రంగోలి ముగ్గులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి, నవంబరు 8 ప్రభాతవార్త: ఓటు హక్కు అనేది పౌరుల ఆయుధమని, ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయం ఆవరణలో ముగ్గుల పోటీ (రంగోలి) కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలిపే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు.ఈ ముగ్గుల పోటీలను సందర్శించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాముఖ్యం ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకో వడానికి ఓటు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు.ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని స్వీప్ యాక్టివిటీ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను అదనపు కలెక్టర్ సహా అధికారులు అభినందించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగా వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

- హాజరైన సీఎం సతీమణి ఎనుముల గీతారెడ్డి, కుటుంబ సభ్యులు

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సీఎం సతీమణి ఎనుముల గీతారెడ్డి, కుటుంబ సభ్యులు

వంగూరు, నవంబరు 8 ప్రభాతవార్త: భక్త సందోహం మధ్య వేద పండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయిధ్యాల మధ్య భక్తుల భక్తి నామస్మరణతో మారుమోగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్టా పన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో కొలువు దీరిన అభయుడి ఆలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తన చిన్ననాటి నుంచి ఏ పని ప్రారంభించిన ఆ ఆలయంలో పూజలు నిర్వహించి అభయుడి అభయం అందుకున్న తర్వాతే ప్రారంభించే వారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభయుడి అభయం దండుగా ఉండటం వల్ల ముఖ్యమంత్రి పీఠమెక్కిన తర్వాత గ్రామంలోని ఆంజ నేయస్వామి ఆలయాన్ని పునర్ నిర్మాణం చేసేందుకు రూ.3కోట్లు సొంత నిధులు వెచ్చించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ట రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవం రోజు నిర్వహించడం శుభ సందర్భమని ఆ గ్రామ ప్రజలురేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన తదుపరి రేవంత్‌రెడ్డికి వేద పండితులు వేద మంత్రోచ్చరణలతో అర్చన నిర్వహించిజన్మదిన శుభాకాంక్షలతో పాటు ఆంజనేయస్వామి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు, ప్రచార కమిటీ ఛైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ హేమారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, లాలుయాదవ్ తదితరులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు

విగ్రహ ప్రతిష్టనలో సీఎం సతీమణి గీతారెడ్డితో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పలువురు సభ్యులు

కల్వకుర్తి, నవంబరు8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు పలువురు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, సీఎం సోదరులు జగదీశ్వర్‌రెడ్డి,కృష్ణారెడ్డిలను కలిసి తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొన్న వారిలో ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి గంప శ్రీనివాస్, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, నాయకులుమిర్యాల రాజయ్య, వాసశేఖర్, గందె రవి, సంబు ముత్యాలు, జూలూరి వీరేష్, గుగ్గిళ్ళ శంకర్ తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లి ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సహకరించాలి

రాష్ట్ర స్పోర్ట్స్ ఛైర్మన్‌ను కలిసిన ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి

ఇటిక్యాల,నవంబరు8 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎర్రవల్లిలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసి సహకరించాలని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డిని అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి కలిసి విన్నవించారు. ఇండోర్ స్టేడియం శిథిలావస్థకు చేరుకుందని అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని అందుకు ఇండోర్ స్టేడియాన్ని పున: ప్రారంభించి విద్యార్థులకు యువతకు ప్రోత్సాహం అందించాలన్నారు. ఈసందర్భంగా ఛైర్మన్ శివసేనరెడ్డి త్వరలోనే ఇండోర్ స్టేడియాన్ని సందర్శిస్తానని దానికి కావలసిన చర్యలను తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలోఎన్ఎస్‌యుఐ జిల్లాఅధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ ఎం ఆర్ సునీత

వనపర్తి ప్రతినిధి నవంబరు8 ప్రభాతవార్త: ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ ఎం ఆర్ సునీత విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు న్యాయ వాదులతో కలిసి ర్యాలీ నిర్వహించి, న్యాయ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.కళాకారులతో పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడు తూ న్యాయం అందరికి సమానమేనని, ధనిక,పేద,కులం,మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి,లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ రజని మాట్లాడు తూ ప్రజలకు ఉచితన్యాయసేవలు అందించడం,సంక్షేమ చట్టాల గురించి తెలియజేయడం జరిగింది.

సిపిఎం నుండి సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరిక

పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రాష్ట్ర నాయకులు

అమరచింత నవంబరు8 ప్రభాతవార్త: అమరచింత మండల కేంద్రంలోని మార్క్ భవనంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే సూర్యం సమక్షంలో సిఐటియు రాష్ట్ర నాయకులు మహంకాళి ప్రభాకర్ సిపిఎం రాజకీయ విభేదాలు వ్యతిరేకిస్తూ సిపిఎంకి రాజీనామా చేసి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరుతున్నానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే సూర్యం మాట్లాడుతూ, సిపిఎం సిద్ధాంతాలు వ్యతిరేకించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాజకీయ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం మహంకాళి ప్రభాకర్ కు సిపిఐ ఎంఎల్‌మాస్ లైన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే రాజన్న ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రేమరత్నం, మేస్త్రి కురుమన్న, భక్తి రామచంద్ర ,జి సత్యనారాయణ ,మసలమని విజయ్ కుమార్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

మక్తల్,నవంబరు 8 ప్రభాతవార్త: ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా తాండ్రలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో ఎంపికలలో మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రవళిక పాల్గొని అసమాన క్రీడా ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు జిహెచ్ఎం వెంకటయ్యగౌడ్, పిడి బి. రూప తెలిపారు. ఈనెల 9 నుండి 11 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో రవళిక పాల్గొంటుందని వారు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రవళికను, అందుకు కృషి చేసిన పిడి బి.రూపను పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్యగౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గ్రామ ప్రజలు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్, లక్ష్మీకాంత్, అశోక్‌గౌడ్, మీరా, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

357 సర్వేనెంబర్ కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలి

వీపనగండ్ల నవంబరు 8 ప్రభాతవార్త: రంగవరం గ్రామ శివారులో ఉన్న 357 సర్వే నెంబర్లు కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని రంగవరం గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం నాడు వనపర్తి ఆర్డిఓ రంగవరం గోపాల్దిన్నె గ్రామ శివారు సమీపంలో ఉన్న భూమిని సబ్ స్టేషన్ స్థల పరిశీలన కోసం వచ్చిన సందర్భంలో రైతులు బిచ్చున్న సందర్భంలో రైతులు బిచ్చున్న సాగర్ మేనిగా రాజశేఖర్ లక్ష్మి తదితరులు ఆయనకు వినతిపత్రం ఇస్తూ మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి 357 సర్వే నెంబర్ లో రైతులు రంగవరం గ్రామ సమీపంలో భూమిని సాగు చేస్తున్నారని వారిలో చాలా మందికి పట్టాలు ఇవ్వడంలో జాప్యం జరిగిందని వారు ఈ సందర్భంగా ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే సాగులో ఉన్న రైతులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.ఆర్డిఓ దగ్గర కలిసిన రైతులు స్వామి, కాంతారెడ్డి, బోరెల్లి నరసింహ,హరిజన రాములు, కృష్ణయ్య ,శాంతయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

కారుకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

లింగాల,నవంబరు 8 ప్రభాతవార్త: కారుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించిన సంఘటన మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అప్పాయిపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి తన కారు టిఎస్ 07 యుసి 4539 గల కారును రోజు మాదిరిగానే గురువారం రాత్రి తన ఇంటి వెనకాల చింతచెట్టు కింద నిలిపాడు. ఉదయం 5.30 గం.ల సమయంలో లేచి చూడగా కారు కాలిపోయి ఉన్నది. కారు యజమాని మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

రాష్ట్ర అధ్యక్షుడికి మాతృవియోగం

తెల్కపల్లి,నవంబరు 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పర్వత్‌రెడ్డి, తల్లి ఎం.కౌసల్య గురువారం రాత్రి స్వర్గస్తులయ్యారు. శుక్రవారం ఆమె మృతదేహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలనరసింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ స

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవం

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిన్నారులకు స్వెటర్స్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గద్వాల నవంబరు8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గద్వాల పట్టణంలోని భాల సదనములో మున్సిపల్ చైర్మన్ బి.యస్. కేశవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్, గద్వాలనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ సరిత తిరుపతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా చిన్నారుల సమక్షంలో కేక్ కట్టింగ్ చేసి కేక్ తినిపించి సీఎం రేవంత్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.అనంతరం సరితమ్మ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతుల మీదుగా పిలల్లకు చలి స్వెటర్స్‌ను అందజేయడం జరిగింది. సరిత తిరుపతయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తల రాతలను మార్చే మహనీయుడుగా వారి పై ఎల్లప్పుడూ భగవంతుని దీవెనలు ఉండాలని ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో చిరకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు ఆయా మండల గ్రామల కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు, నవంబరు 8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో కలకలం వర్ధిల్లాలని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆయన కోరారు. నల్లమల్ల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తూ అచ్చంపేట నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక చొరవ చూపించి పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్‌గౌడ్, సీనియర్ నాయకులు యాదగిరిరావు, పట్టణ అధ్యక్షులు గఫూర్, నాయకులు జనార్ధన్, రమేష్ గౌడ్, నరేందర్‌గౌడ్, చంద్రయ్య, సురేష్, అజయ్, బాలస్వామిగౌడ్ తదితరులు ఉన్నారు.

బిజినపల్లి,నవంబరు8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటచేసి మిఠాయిలు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి రేవంత్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సఫలీకృతుడు అయ్యాడని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, కెటి తిరుపతయ్య, మలిశెట్టి వెంకటస్వామి, గంగనమోని తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముక్తార్‌పాషా, బంగారి పర్వతాలు, అవంతిశంకర్,వాల్యానాయక్, గోవింద్‌నాయక్, చంద్రగౌడ్, బాలపీరు, హరీశ్వర్‌రెడ్డి, కత్తె ఈశ్వర్, వెంకట్రావు, శ్రీనివాస్‌గౌడ్, ఖలీల్, రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

పెబ్బేరు నవంబరు8 ప్రభాతవార్త: పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సుభాష్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 56 వ జన్మదిన వేడుకలు, పెబ్బేరు మండల కేంద్రం స్థానిక సుభాష్ చౌరస్తాలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, బాణ సంచాను కాల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం నేతలు మాట్లాడుతూ పాలమూరు ముద్దు బిడ్డ రేవంత్‌రెడ్డి సీఎం కావడం మన జిల్లా కే గర్వ కారణం అని దొరల గడిల పాలనను రూపుమపడానికి ఎన్ని త్యాగాలు చేశారని ఆయన సేవలు కొనియాడారు సీఎంగాబాధ్యతలు చేపట్టి ప్రజా పాలననుఅందిస్తునన్న మహోన్నత వ్యక్తి రేవంత్‌రెడ్డి అని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సాగుతుందని అందుకు ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇటిక్యాల,నవంబరు 8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్‌రావు తదితరులు మండల పరిధిలోని బీచుపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీచుపల్లి, రాజు, అంజి, శివ, తిమ్మప్ప, తిరుపతి, పరశురామ్, జయరాం పాల్గొన్నారు.

పుటాన్‌దొడ్డిలో: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి గ్రామంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రికి భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రాజాపూర్,నవంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు రాజాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కటచేసి ఒకరికొకరికి తినిపించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్‌పార్టీ అనుబంధసంఘాల నాయకు లు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు సీఎం రేవంత్‌రెడ్డి

■ టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ■ పాలమూరులో సీఎం జన్మదిన వేడుకలు

కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుతున్న కాంగ్రెస్ శ్రేణులు

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 8 ప్రభాతవార్త : సామాజిక విప్లవకారుడు సీఎం రేవంత్‌రెడ్డి అని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ చౌరస్తా సమీపంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల్ తదితరులు కేక్ కటచేశారు. అనంతరం ఆయన మీడియాతోమాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలఆకాంక్షల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్ని వర్గాల వారికి ఇటు క్యాబినెట్, అటు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్లుగా ప్రాతినిధ్యం కల్పించడం అభినందనీయమని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బెక్కరి అనిత, మడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు వినోద్‌కుమార్, చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, జహీర్ అఖ్తర్,సిరాజ్‌ఖాద్రి, లింగంనాయక్, రాములు యాదవ్, అజ్మత్ అలీ, అవేజ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి

■ జిల్లా విద్యాధికారి గోవింద రాజు

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజు

వనపర్తి ప్రతినిధి నవంబరు 8 ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలచే భయం లేకుండా ఉపాధ్యాయుల వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజు అన్నారు.శుక్రవారం వనపర్తిలో తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ప్రతి పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యంకనం పద్ధతిలో పాఠ్యబోధన సాగేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయులు ఆయా తరగతులలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలను అవగాహన చేసుకునేలా గుణాత్మకమైన విద్యను అందించేలా చూసే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందని సూచించారు. డిగ్రీ కళాశాల విశ్రాంత ఉపన్యాసకులు సి.రమేష్ ఉపాధ్యాయులసర్వీస్ రూల్స్,సి.సి.ఈ విద్యా విధానంపై పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వారికి ఈ శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని, రాష్ట్రంలో కేవలం వనపర్తిలోనే దీన్ని ఏర్పాటుచేయడం స్ఫూర్తివంతంగా ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల కోసం రూపొందిం చిన కార్యచరణ ప్రణాళిక (ఆక్షన్‌ప్లాన్)సమర్థవంతంగా అమలు అయ్యేలా దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులుమద్దిలేటి,శ్రీనివాస్‌గౌడ్, జి.హెచ్ఎంల సంఘం కోశాధికారిశంకరయ్య, రాష్ట్రనాయకుడు గణేష్ కుమార్, మంజులత, కెజిబివి, మోడల్ స్కూల్ హెడ్డాస్టర్‌లు పాల్గొన్నారు.

రైతు దారుణ హత్య

-భయాందోళనలో తండా వాసులు

మృతదేహం వద్ద కూస్ టీం, మృతి చెందిన రాత్లావత్ రాజు

వెల్దండ, నవంబరు 8 ప్రభాతవార్త: తన వ్యవసాయ పొలంలో సాగు చేసిన పంట పొలానికి కాపలాకు వెళ్లిన యువ రైతును గుర్తు తెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. వివరాల్లోకి వెళితే... వెల్దండ మండలం ఎంజీ తండాకు చెందిన రాత్లావత్ రాజు(30) రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం లోని పంటకు అడవి పందుల నుంచి రక్షణగా వెళ్లిన రాజు శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తలపై బండరాయితో మోది దారుణంగా హతమార్చారు. సంఘటన స్థలాన్ని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. జిల్లా కేంద్రం నుంచిడాగ్ సా ్వడ్, క్లూస్‌టీంను రప్పించి వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి రాత్లావత్ వశ్య ఫిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం. గురువారం రాత్రి మృతుడు రాత్లావత్ రాజు, అతని భార్య భోజనం తర్వాత ఇద్దరు కలిసి వ్యవసాయ పొలానికి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున రాత్లావత్ వశ్య మరో కుమారుడు లాలు వ్యవసాయ పొలం వద్ద రాజు మృతదేహాన్ని చూసి తన తండ్రికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చాడు. తండ్రి వ్యవసాయ పొలానికి వెళ్లి చూసే సరికి తలకు బలమైన గాయాలతో చనిపోయిఉండటాన్ని గమనించారు. సంఘటనపై మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. పొలానికి కాపలానికి వెళ్లిన రైతు మృతి చెందడంతో తండా వాసులు భయాందోళనకు గురవుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడికి భార్య హిమబిందు, ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు.

వైభవంగా ఉద్దాల మహోత్సవం

మొదటి పేజీ తరువాయి భాగం..

స్వామివారి ప్రధానాలయంలో పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంఉద్దాల మండపానికి చేర్చారు. అక్కడ దళితులే పూజారులు, ఉద్దాల మండపానికి చేరిన స్వామివారి పాదుకలను భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. ఉద్దాల మహోత్సవంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఉద్దాలమహోత్సవాని జిల్లాఎస్పీజానకి,అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ రామకృష్ణలు పర్యవేక్షించారు.

దాసంగాలతో స్వామికి మొక్కులు...

శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం,స్వామివారికి మొక్కుల రూపేణా కొత్త మట్టి కుండలో పచ్చిపులుసును, పరమాన్నంతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామి వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా భక్తులు తరలి రావడంతో కురుమూర్తి కొండ భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారిని దర్శించుకునేందుకు గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు నిల్చుని స్వామివారిని దర్శించుకున్నారు. పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఎడ్లబండ్లపై శ్రీ కురుమూర్తిజాతరకు తరలివచ్చారు. జాతర మైదానంలోని మిఠాయి దుకాణాలు, మహిళల ఫ్యాన్సీ దుకాణాలు, ప్లిలలఆట వస్తువుల దుకాణాలు, రంగు రాట్నాలలో యాత్రికులతో కిక్కిరిసిపోయింది. రాత్రికిస్వామివారు గరుడ వాహనంపైమాఢవీధులలోఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

స్వామివారి పాదుకలను తాకేందుకు పోటీ పడుతున్న భక్తులు

స్వామివారికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచరిస్తున్న భక్తులు

ప్రతి ఇంటిని సందర్శించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

నిర్దేశించిన విధంగా వివరాలు ఎన్యుమరేటర్లు సేకరించనున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో జిల్లా, మండల కోడ్, ఎన్యుమరేషన్ బ్లాక్ నంబర్‌లు స్టికర్‌పై తప్పులు లేకుండా వేయాలని అన్నారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, సర్వే వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్‌లెట్‌లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్తాయి సమాచారం లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తి స్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నింటికి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఎంట్రీ చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఎంట్రీ సిబ్బందిని కంప్యూటర్లను ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ జరిగినప్పుడు ఎన్యుమరేటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ వి. ఘన్షీరాం పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కలెక్టర్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి భాగం..

తెలియజేయాలన్నారు. వీలైనంత తొందరగా కేంద్రాలకు అవసరమైన గన్ని బ్యాగులను సమకూర్చాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని చెప్పారు. చివరగా జిల్లాలోని 5 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. మిల్లులలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు తనిఖీలు చేసి కొనుగోళ్లపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షలో డిఆర్‌డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాస్, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారిణి బాలమణి పాల్గొన్నారు.

వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

మొదటి పేజీ తరువాయి భాగం..

స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో వారి స్వంత నిధులతో అత్యంత అద్భుతంగా పునర్ నిర్మించి నేడు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో తాను పాల్గొనడంఎంతో సంతోషాన్నిచ్చిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్‌రెడ్డి తన స్వంత నిధులురూ.3కోట్లతో ఆలయ పునర్ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారని, గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహం,ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను 3రోజుల పాటు అంగరంగా వైభవంగా నిర్వహిస్తు న్నారన్నారు. శుక్రవారం ఆలయ గర్భగుడిలో స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్ర మంలో సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి, సీఎం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు సీఎం కుటుంబ సభ్యులను, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 8 ప్రభాతవార్త : పాలమూరు విశ్వ విద్యాలయంలోని బాలుర హాస్టల్‌ను రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులలో ఏవైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వంట గదులను పరిసర ప్రాంతాల శుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరైనా సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి జూనియర్ విద్యార్థులను వేధిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, స్టాక్ రిజిస్టర్‌లో వచ్చే సరుకులను నమోదు చేయాలని, మెస్ హాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని ఆధారంగా బోజనాలను సిద్ధం చేయాలని, హాస్టల్లో గదుల కేటాయింపు స్ట్రెంగ్త్ ప్రకారం నిర్ణయించాలని అన్నారు. ప్రిన్సిపల్ డా. చంద్రకరణ్, వైస్ ప్రిన్సిపల్ డా. కృష్ణయ్య, వార్డెన్లు గాలన్న, జ్ఞానేశ్వర్, పిఆర్‌ఓ డా. రవికుమార్, రిజిస్ట్రార్‌తో పాటు ఉన్నారు.

రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు ఘన సన్మానం

రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కల్వకుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో శుక్రవారం నూతనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా నేతలు పాల్గొని రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి గంప శ్రీనివాస్, వెల్దండ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, నాయకులు జూలూరి సత్యనారాయణ, వాస శేఖర్, గోవిందు శ్రీను, గందె రవి, సంబు ముత్యాలు,కొండూరు కృష్ణయ్య, గుబ్బ కిషన్, జూలూరి వీరేష్, మిర్యాల రాజయ్య తదితరులు ఉన్నారు.

వడ్లు కొనుగోలు చేయండి

◆ అదనపు కలెక్టర్‌ను కోరిన మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి

అదనపు కలెక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

కొత్తకోట నవంబరు8 ప్రభాతవార్త : వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు కానీ ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయడం లేదని మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లను కోరారు. శుక్రవారం కొత్తకోటలోని మల్లంబావి దగ్గర వరి ధాన్యాన్ని పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా ఆయన రైతులతో కలిసి అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. రైతుల దగ్గర ధాన్యాన్ని తీసుకుంటున్నట్లు పేపర్లో ఫోటోలు దిగుతున్నారు కానీ నిజానికి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకొని రైతులు కష్టపడుతున్నారని సింగిల్ విండో ద్వారా ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం ఉన్నప్పటికి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన తేమ శాతం ధర రైతులకు ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకుపంటలు కోసుకొని రోడ్లపై ధాన్యాన్ని పెట్టుకోని ఆరబెట్టుకొని రోజులు గడుస్తున్న ప్రభుత్వం గుర్తించడం లేదని అధికారికి వివరించారు.వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సంబంధిత వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మాగనూరు విద్యార్థులు